క్లుప్తంగా

నేడు గొర్రెల యూనిట్ల పంపిణీ

నర్వ: మండల కేంద్రంలోని శివమల్లేశ్వర స్వామి సంఘం గొల్లకురుమలకు గొర్రెల పంపిణీ కార్యక్రమం బుధవారం ఉదయం 11గంటలకు మండల పరిషత్ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. మొత్తం 24యూనిట్లు పంపిణీచేసే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి హాజరవుతున్నారన్నారు. మండల ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల గొల్లకురుమలు, బీఆర్ఎస్ నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

వాల్మీకులను ప్రభుత్వం ఆదుకోవాలి

మరికల్: కులవృత్తిలేని వాల్మీకులను ప్రభుత్వం అందజేస్తున్న రూ. లక్షరూపాయల బీసీబంధు పథకం వర్తింపజేయాలని వాల్మీకిసంఘం నాయకులు మోహన్, చంద్రప్ప, నర్సింహులు అన్నారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటినుంచి కులవృత్తుల కులాలను మాత్రమే ప్రభుత్వం గుర్తిస్తుందని, కులవృత్తిలేని పరిస్థితి ఏమిటని ప్రభుత్వం ఆలోచన చేయలేదన్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యేలు స్పందించి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో రాములు, వెంకటన్న, శ్రీనివాసులు ఉన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలి



మరికల్: విద్యార్థులు ర్యాంగిగ్‌కు పాల్పడకుండా క్రమశిక్షణతో ఉండి చదువుకోవాలని షిటీం ఎస్ ఇందిర అన్నారు. స్థానిక జ్యోతి బాపులే పాఠశాల్లో మంగళవారం సమాజంలో ఆడపిల్లలపై జరుగుతున్న అనార్థలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.. అమ్మాయిలను ఎక్కడైన వేధింపులకు పాల్పడితే వెంటనే 100కి ఫోన్‌చేయాలని సూచించారు. సెల్‌ఫోన్‌కు దూరంగా ఉంటే మంచిదన్నారు. సమయాన్ని వృథాచేయకుండా విద్యపై ఏకాగ్రత పెట్టి చదివితే భవిష్యత్‌లో ఉన్నతలక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. కార్యక్రమంలో షిటీం పోలీసులు బాల్‌రాజ్, సమినబేగం తదితరులు పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి

నారాయణపేట: బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని డీఎస్పీ సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 106మంది బాలకార్మికులను ఆపరేషన్ ముస్కాన్ బృందం గుర్తించిందన్నారు. బాలకార్మికులతో పని చేయిస్తున్న ఆరుగురు యాజమానులపై కేసులునమోదు చేసినట్లు తెలిపారు. 16మంది యాజమానులకు రూ. 89వేల జరిమానా విధించిందని, ఇతరరాష్ట్రాలకు చెందిన 11మందిని లేబర్‌అధికారి సాయంతో పంపించారన్నారు. మిగతా బాలకార్మికుల తల్లిదండ్రులను పిలిపించి ఇంకోసారి బాల కార్మికులుగా పిల్లలను పనిచేయిస్తే తల్లిదండ్రులపై కేసునమోదు చేస్తామని తెలిపారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కృషిచేసిన ఆపరేషన్ ముస్కన్ బృందాన్ని డీఎస్పీ అభినందించారు.

కొనసాగుతున్న దీక్షలు



నారాయణపేటరూరల్: మండలంలోని కోటకొండలో 84వ రోజు నిరసనదీక్షలు కొనసాగాయి. మంగళవారం సాధనసమితి నాయకులు దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటుతర్వాత పరిపాలన సౌలభ్యంకోసం జిల్లాలు, మండలాలు ఏర్పాటుచేశారని, ఈ క్రమంలో ఎన్నోఏళ్లుగా ప్రజలు కోరుకుంటున్న కోటకొండను సైతం మండలం చేయాలని కోరితే రాజకీయ దురుద్దేశంతో అడ్డుకుంటున్నారని విమర్శించారు. అన్నిఅర్హతలు ఉన్న తమ గ్రామాన్ని మండలం చేయాలని ప్రతిపాదనలు పంపినా ప్రభుత్వం తిరస్కరించిందని వాపోయారు. రాములు, యాదప్ప, రాజు, వెంకట్రాములు, ప్రవీణ్, కాశప్ప, నర్సింహులు, రామకృష్ణ, అంజి, లక్ష్మప్ప, కనకప్ప పాల్గొన్నారు.

పిన్నంచర్లలో అదనపు కలెక్టర్

ఆత్మకూర్: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణలో భాగంగా మంగళవారం అదనపు కలెక్టర్ తిరుపతిరావ్ మండలంలోని పిన్నంచర్లను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో బడ్జెట్ సమావేశాలు, పారుశుద్ధ్యం, హరితహారం, డంపింగ్‌యార్డు, తడిచెత్త, పొడిచెత్త ద్వారా ఎరువుల తయారీ, నర్సరీ, కార్యాలయంలోని రికార్డులు, సీసీ రోడ్లు, డ్రెయినేజీలు, అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. కార్యదర్శుల పనితీరు ప్రదర్శన, సూచికలను పరిశీలించారు. ఈ డీఎఫ్ఓ అనీల్ కుమార్, డీఎల్‌పీఓ రఘునాథ్ రెడ్డి, తహసీల్దార్ సింధూజ, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంపీఓ నర్సింగ్‌రావ్ ఉన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

● ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



కెనాల్‌కు సాగునీరు వదులుతున్న ఎమ్మెల్యే చిటెం రామ్మోహన్‌రెడ్డి

మాగనూర్: రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా ముందుకుసాగుతున్నామని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం చిట్టెం నర్సిరెడ్డి బాల్యెన్సింగ్ రిజర్వాయర్ కెనాల్ నుంచి మాగనూర్, కృష్ణ మండలాలకు సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరందించాలనే లక్ష్యంతోనే స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి ఈ ప్రాంతంలో రిజర్వాయర్ ఏర్పాటుకు నడుము బింగించారన్నారు. ఈ ప్రాంత రైతులు పచ్చని పంటలు పండించి ఆర్థికాభివృద్ధి సాధించాలనే తన తండ్రి ఆశయం నెరవేరుతుందని అన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా కేవలం తెలంగాణలో మాత్రమే రైతుపక్షపాతి ప్రభుత్వం ఉందన్నారు. రైతు సంక్షేమం కోసం చేపట్టిన రైతుబీమా, రైతుబంధు పథకాలే ఇందుకు నిదర్శనమన్నారు. నేరడగం గ్రామసర్పంచ్ అశోక్‌గౌడ్, జెడ్పీటీసీ వెంకటయ్య, ఎంపీటీసీ ఎల్లారెడ్డి, మహిపాల్‌రెడ్డి, మలికార్జున్, మల్‌రెడ్డి, మారుతి, ఇరిగేషన్‌అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వార్డుల్లో సమస్యలు లేకుండా చూడాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కా ర్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన్సిపాలిటీ అభివృద్ధి చేసేందుకు అందరూ సహకరించాలని కోరారు. ప్రధాన కూడలిలో పలు అభివృద్ధి పనుల చేసేందుకు రూ.16లక్షల ఖర్చవుతుందని తీర్మానం చేశారు. నారాయణపేట క్రాస్ వద్ద గ్రీన్‌గ్రాప్ వేసేందుకు రోడ్డుకు మధ్యలో పనులుచేయాలని తీర్మానం చేశారు. ఇతర ఖర్చువివరాలు చదివి వినిపించారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పావని, వైస్‌చైర్మన్ అఖిలరెడ్డి, కమిషనర్ బాల్‌రాంనాయక్, కౌన్సిలర్లు ప్రసన్నరెడ్డి, శంకరమ్మ, కౌసల్య, అనంపల్లి కొండయ్య, నర్సింహులు, రాములు పాల్గొన్నారు.



సాగరమా.. ప్రాంగణమా!

చెరువును తలపిస్తున్న ఈ చిత్రం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్సు ప్రాంగణం. మక్తల్, హైదరాబాద్ ప్లాట్ ఫాం వర్షం కురిస్తే ఇలా తయారవుతుంది. దీంతో ప్రయాణికులు ఇబ్బందిపడుతున్నారు. ఏళ్లుగా ఈ పరిస్థితి ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ప్రయాణికులే మా దేవుళ్లు అని కొటేషన్లు బస్సుల్లో రాసుకునే ఆర్టీసీ అధికారులకు, ప్రయాణికులకు కలుగుతున్న ఈ అసౌకర్యం ఎందుకు పట్టడంలేదని పలువురు ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. – నారాయణపేట రూరల్

కఠోర శ్రమతోనే అద్భుత విజయాలు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డీఎస్పీ నాగేంద్రం

ధన్వాడ: కఠోర శ్రమతోనే అద్భుత విజయాలు సాధ్యమని ఏఎస్పీ నాగేంద్రం అన్నారు. మంగళవారం మండలంలోని కొండాపూర్ గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలలో నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో యువ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు, యువత తమ జీవితాలను అద్భుతంగా తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షించారు. స్వామి వివేకానంద, ఏపీజే అబ్దుల్ కలాం వంటి మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని ఎంచుకున్న రంగంలో రాణించాలని సూచించారు. అనంతరం గిరిజన గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ నాగార్జున రావు మాట్లాడుతూ విద్యార్థులు తమ మేథోశక్తిని సద్వినియోగం చేసుకొని ఎంచుకున్న రంగంలో రాణించాలని సూచించారు. క్రమశిక్షణ ద్వారానే ఉన్నత శిఖరాలు సాధ్యమని చెప్పారు. దేశానికి చెందిన సుందర్ పిచాయ్, సత్యనాదెళ్ల వంటి వారు ప్రస్తుతం ఐటీ రంగంలో దేశంలోనే అతిపెద్ద సంస్థలు గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి కంపెనీలకు సీఈఓలు అయ్యారని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన చిరుధాన్యాల స్టాల్‌ను పరిశీలించారు. రెండ్రోజుల పాటు నిర్వహించిన సాంస్కృతిక పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఇందులో డీవైఎస్ఓ వెంకటేశ్, జెడ్పీటీసీ విమల సర్పంచ్, చంద్రకళ, ప్రిన్సిపాల్ రాజారాం, నెహ్రూ యువకేంద్రం ఉమ్మడి మహబూబ్‌నగర్ కన్వీనర్ కోటానాయక్, అనిల్, రామోహన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జెండా ఎగరేద్దాం



మాట్లాడుతున్న శ్రీహరి

మక్తల్: నియోజకవర్గంలో కాంగ్రెస్ పూర్వవైభవం తీసుకొచ్చి వచ్చేఎన్నికల్లో జెండా ఎగరవేద్దామని నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం పట్టణంలో మండల యువజన కాంగ్రెస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు శివసేనరెడ్డి పిలుపుమేరకు సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ యువజన కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలోను, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌కు గెలుపుఖాయమన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ బలోపేతం చేసేందుకు కార్యకర్తలందరూ కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఎంతో నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహులు, ఉపాధ్యక్షుడు రవికుమార్, కార్యదర్శి నర్సింహ, బాలు, కృష్ణ, భీమేష్, ఆంజనేయులు, నాగరాజు, చెన్నప్ప, ఆనంద్‌గౌడ్, నారాయణ, మల్లేష్, ఫయాజ్, మండల అధ్యక్షుడు గణేష్, ఎండీ ఫయాజ్, రవికుమార్, నాగేష్, కాంగ్రెస్ నాయకులు నర్సింహులు, నాగేందర్, కట్టవెంకటేష్, రవి, రాజేందర్, సూర్యకుమార్, కృష్ణయ్య, నరేష్, శ్రీను పాల్గొన్నారు.

‘మైనర్లను పనిలో పెట్టుకోవద్దు’

మాగనూర్: మైనర్లను పనుల్లో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ మల్లేష్ అన్నారు. బాలల సంరక్షణవిభాగం అపరేషన్ ముస్కాన్‌లో భాగంగా గతనెల 25న మండల పరిధిలోని ఇండియన్ పెట్రోల్‌బంక్ వద్ద మైనార్‌బాలుడు గొర్రెలు కాస్తుండగా గుర్తించి టీం సభ్యులు అక్కడికి చేరుకు ని బాలుడితో పూర్తివివరాలు సేకరించినట్లు తెలిపా రు. కృష్ణ మండలం గుడేబాల్లూర్‌కు చెందిన కుర్వ భీరప్ప(12) అదే గ్రామానికి చెందిన కుర్వ చిన్న తిమ్మప్ప సంవత్సరానికి రూ. 70వేలకు జీతానికి ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. అట్టి వ్యక్తిపై బాలకార్మిక ప్రకారం చట్ట ప్రకారం సంరక్షణవిభాగం అధికారి విజయ్ కూమార్ ఇచ్చిన ఫిర్యాదుమేరకు యాజమానిపై కేసునమోదుచేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విధుల్లో చేరిన డీఈఓ కార్యాలయ సూపరింటెండెంట్

నారాయణపేట రూరల్: మహబూబ్‌నగర్ డైట్‌కళాశాల సీనియర్ అసిస్టెంట్ నుంచి పదోన్నతిపై నారాయణపేట డీఈఓ కార్యాలయ సూపరింటెండెంట్‌గా వచ్చిన నర్సింహారెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు డీఈఓ రవిందర్, కలెక్టర్ శ్రీహర్షలను వేర్వేరుగా కలుసుకున్నారు. జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి కార్యాలయంలో చేపట్టాల్సిన పనులు సమర్థవంతంగా నిర్వర్తించాలని, టీచర్లు, ప్రైవేట్ విద్యాసంస్థల పనుల విషయంలో జాప్యం లేకుండా పూర్తి చేయించాలన్నారు. అనంతరం కార్యాలయ సిబ్బంది, పీఆర్‌టీయూ నాయకులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు విద్యాసాగర్, శ్రీనివాస్, నాగార్జున్‌రెడ్డి, సంఘం నాయకులు నర్సింహారెడ్డి, జనార్దన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, రఘువీర్, సంతోష్, సత్యనారాయణరెడ్డి, జీహెచ్‌ఎం అనిల్‌గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న డీఎం

నారాయణపేట రూరల్: ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనంచేస్తూ కేబినేట్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ మంగళవారం స్థానిక డిపోలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. డీఎం లక్ష్మీసుధ నేతృత్వంలో కార్యాలయ సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నోఏళ్లుగా అందరి మదిలో నెలకొన్న ఆశలను నెరవేర్చడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్‌లో మరింత కష్టపడి పనిచేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ నరేందర్, సీఐ అలివేలమ్మ, కార్యాలయ సిబ్బంది, ఏడీసీలు పాల్గొన్నారు.

మక్తల్: ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనంచేస్తూ కేబినేట్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ మంగళవారం స్థానిక డిపోలో డ్రైవర్లు, కండక్టర్లు ఎమ్మెల్యే చిట్టెం రామ్మెహన్‌రెడ్డి చేతులమీదుగా కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేయించారు. కార్యక్రమంలో లక్ష్మీసుధా, ప్రభాకర్, ఆంజనేయులు, మల్‌రెడ్డి, పరస్వతి, నర్సింహారెడ్డి, అమరేందర్‌రెడ్డి, రాంలింగం తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

కోస్గి: స్థానిక ఆర్టీసీ బస్‌డిపో వద్ద కండక్టర్‌లు, డ్రైవర్లు కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం సంతోషించదగ్గవిషమన్నారు. ఎన్నో ఏళ్లుగా కార్పొరేషన్ ఉద్యోగులుగా ఉన్న తమకు కేసీఆర్ ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించి తమ కుటుంబాలకు భరోసా కల్పించారని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి హాజరై ఆర్టీసీ ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శీరిషా, గ్రంథాలయ చైర్మన్ రామకృష్ణ, నాయకులు హన్మంత్‌రెడ్డి, రాజేష్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

అభ్యసన సామర్థ్యాలు పెంచాలి



విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలిస్తున్న హెచ్‌ఎం

నారాయణపేట రూరల్: మెరుగైన విద్యాబోధనతో విద్యార్థుల్లో అభ్యసనసామర్థ్యాలు పెంచాలని కోటకొండ క్లస్టర్ హెచ్‌ఎం రవికుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని బొమ్మన్‌పాడు ప్రాథమిక పాఠశాలను తనిఖీచేశారు. ఈ సందర్భంగా టీచర్ల బోధనతీరు, విద్యార్థుల బుక్‌లెట్ పూర్తిచేస్తున్న విధానం పరిశీలించారు. అనంతరం హాజరు రిజిస్టర్ తనిఖీచేసి సీఎల్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అవసరమైన సలహాలు అందించారు. కార్యక్రమంలో ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎం రాజేశ్వర్, వెంకట్రాములు, రాఘవులు, బంగారమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీడీపీఓపై చర్యలు తీసుకోవాలి



నిరసనలో మాట్లాడుతున్న ప్రజాసంఘాల నాయకులు

మద్దూరు: సీడీపీఓ రోజాపై చర్యలు తీసుకునే వరకు ఉద్యమం ఆగదని అంగన్‌వాడీ టీచర్స్ అండ్‌హెల్పర్ జిల్లా గౌరవాధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు శశికళ తెలిపారు. మంగళవారం ప్రాజెక్టుపరిధిలోని ఆయా మండలాలకు చెందిన అంగన్‌వాడీలు మద్దూరులోని అతిథిగృహం వద్ద నిరసన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్‌వాడీల సమస్యలపై కలెక్టర్ సానుకులంగా స్పందించడంపై దన్యవాదాలు తెలిపారు. కలెక్టర్‌తో జరిపిన చర్చల సందర్భంగా ఇచ్చిన మెమోలు వెనక్కితీసుకోవడం, ఇకపై ఎలాంటి వేధింపులకు లేకుండా చూస్తాననడంలో టేక్ హోమ్ రేషన్ లబ్ధిదారులకు అందజేయడంతోపాటు ఎన్నికల విధులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కార్యదర్శి బాలరాం, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు అంజిలయ్యగౌడ్, అంగన్‌వాడీలు పుష్ప, కళావతి, వరలక్ష్మి, స్వరాజ్యలక్ష్మి, వసంత, జ్యోతి చంద్రకళ, కవిత, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు బయలుదేరిన విద్యార్థులు



హైదరాబాద్‌కు తరలివెళ్తున్న నాయకులు

మద్దూరు: విద్యారంగ సమస్యల పరిష్కారంకోసం ఏబీవీపీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మంగళవారం బయలుదేరి వెళ్లారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం కావడంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఏబీవీపీ నాయకులు కాశప్ప, అంజి, భరత్, రఘు తెలిపారు. వివేకానంద విగ్రహానికి నివాళులర్పించి దాదాపు వందమంది విద్యార్థులు తరలివెళ్లారు.

మక్తల్: విద్యావ్యవస్థపై ప్రభుత్వ నిర్లక్ష్య దోరణిని వ్యతిరేకిస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి విద్యార్థులు మంగళవారం బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో నాయకులు వినయ్, సురేష్, వంశీ, వినయ్, నిఖిల్, శివప్రసాద్, రవిరాజ్ పాల్గొన్నారు.

దేశానికే తలమానికం



మద్దూరు: తెలంగాణ ప్రభుత్వంలో గ్రామాలాభివృద్ధి దేశానికే తలమానికమని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం గుండుమాల్ మండలంలోని అమిన్ కుంట్ల, కొత్తపల్లి మండలంలోని గోర్లోనిబాయి గ్రామాల్లో నూతన పంచాయతీ భవనాలను సర్పంచ్‌ల సమక్షంలో ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. పరిపాలనసౌలభ్యం కోసం నూతన పంచాయతీలను ఏర్పాటు, వాటి భవనాలను పూర్తి చేసుకున్నామన్నారు. దేశస్థాయిలో పంచాయతీల అవార్డులు అత్యధికంగా వచ్చిన తెలంగాణకేనని గుర్తుచేశారు. సీఎం కేసీఆర్ సారథ్యంలోరాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సమపాలల్లో కొనసాగుతుందన్నారు. ప్రతి కుటుంబం లబ్ధిపొందిందని గుర్తుచేశారు. వచ్చేఎన్నికల్లో సీఎం కేసీఆర్‌ను గెలిపించాలని సూచించారు. కార్యక్రమాల్లో ఆయా మండలాల బీఆర్ఎస్ నాయకులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

బోరు మరమ్మతుకు సామాగ్రి అందజేత

ఊట్కూరు: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బోరుమరమ్మతుకు మంగళవారం వీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 25 వేల విలువగల సామాగ్రి అందించారు. కేబుల్‌వైర్, పైపులు తదితర సామాగ్రి అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ అంబాజీ, వీజేఆర్ సభ్యులు మైబూబ్, మహేశ్వర్‌రెడ్డి, అధ్యాపకులు సత్యనారాయణ, బసవయ్య, మంజూనాథ్ పాల్గొన్నారు.



గాలికుంటు టీకాలను వినియోగించుకోవాలి



పశువులకు గాలికుంటు టీకాలు వేస్తున్న జయప్రద

మాగనూర్: పశువులు రోగాల బారిన పడకుండా ఉండేందుకు పశుసంర్థక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలుకుంటు టీకాల కార్యక్రమం మండలంలో రెండోరోజూ కొనసాగుతుంది. ఈ సందర్భంగా మంగళవారం మండలపరిధిలోని పర్మన్‌దొడ్డి, కోల్వూర్ గ్రామాల్లో పశువులకు గాలికుంటు టీకాలు వేశారు. ఈ సందర్భంగా వెటర్నరీ అసిస్టెంట్ వినయ్ మాట్లాడుతూ.. పశువుల కాపరులు ముందుజాగ్రత్త చర్యగా వారి పశువులకు ఉచిత గాలికుంటు టీకాలను వేయించుకోవాలని కోరారు. పశువులకు రోగాలు ప్రబలకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటమ్మ, జయప్రద, యశోద, నాగప్ప, లక్ష్మి పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని చిన్నపొర్ల పశువుల ఆస్పత్రి సమీపంలో మంగళవారం ఉచితగాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. వర్షాకాలంలో పశువులకు గాలికుంటు వ్యాధిసోకకుండా ముందస్తుగా రైతులందరూ పశువులకు టీకాలు వేయించాలని కోరారు. కార్యక్రమంలో పశువైద్యసిబ్బంది శివప్రసాద్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ మంజుల

మాగనూర్: మండల పరిధిలోని బైరంపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం ఏకరూపదుస్తులను సర్పంచ్ మంజుల పంపిణీ చేశారు. ఈమేరకు పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యార్థులకు ఏకరూపదుస్తులతోపాటు ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీచేస్తుందన్నారు. మధ్యాహ్నభోజనపథకం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. వారానికి మూడుసార్లుగుడ్లు అందజేస్తుందని, ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. అనంతరం పాఠశాల నుంచి ఐదోతరగతి గురుకులాలకు అర్హత పొందడంలో కృషిచేసిన ఉపాధ్యాయుడు మంగులాల్, శ్రీనివాసులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకటయ్య, ఎంపీటీసీ ఎల్లారెడ్డి, ఉపసర్పంచ్ నవీన్, రాఘవేంద్ర, పురుషోత్తం, ఆంజనేయులుగౌడ్, సైదప్ప పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం



నేరడగంలో తల్లిపాల గురించి వివరిస్తున్న అంగన్ వాడీ టీచర్లు

మాగనూర్: తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని నేరడగం సర్పంచ్ అశోక్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నేరడగంలో తల్లిపాలవారోత్సవాల అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో తల్లిపాల గొప్పతనం గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అప్పుడే పుట్టినబిడ్డకు ముర్రుపాలు పట్టించాలన్నారు. అదేవిధంగా వడ్వాట్‌లో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ స్వర్ణలత గ్రామంలోని తల్లుల ఇంటికివెళ్లి తల్లిపాల గొప్పదనం గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎల్లారెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బహిరంగసభను విజయవంతం చేయాలి

ఊట్కూరు: హైదరాబాద్‌లో ఈ నెల4న జరిగే బహిరంగసభను విజయవంతం చేయాలని బీటీసీ రాష్ట్రకార్యదర్శి కిరణ్ కోరారు. మంగళవారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికులకు ఆరువేలు కనీసపింఛన్ అందించాలని, కార్మికులకు డబల్‌బెడ్రూం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు కార్మికులు మృతి చెందిన 10లక్షల వరకు ఎక్స్‌గ్రేషియా పెంచాలన్నారు. అనంతరం వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. నాగేష్, నాయకులు భాస్కర్, హన్మంతు, మల్లేష్, చెన్నప్ప పాల్గొన్నారు.

సమాజ సేవకోసం తనవంతు కృషిచేస్తా



మాట్లాడుతున్న బాలకిష్టారెడ్డి

మక్తల్: నియోజకవర్గంలో పలుగ్రామాలను సందర్శించి పాఠశాలల్లో సమాజసేవ కోసం తనవంతు కృషిచేస్తానని బీకేఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బాలకిష్టారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. హైదరాబాద్‌లో రియల్‌స్టేట్ రంగంలో బీకేఆర్ ఫౌండేషన్‌నుంచి 30వేల మందికి ఉపాధికల్పించినట్లు తెలిపారు. ఈ నెల 3న పంక్షన్‌హాల్‌లో వెయ్యిమంది నిరుపేద మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు అందజేయనున్నట్లు తెలిపారు. లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రకాంత్‌గౌడ్, గడ్డంపల్లి హన్మంతు, మాజీ మార్కెట్ చైర్మన్ దయానంద్, సూర్యానారాయణ గుప్తా, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.